శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## తెలుగు భాష దినోత్సవం ,మన గౌరవానికి ప్రతీక



**నెల్లూరు రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త** తెలుగు భాష కేవలం సంభాషణ మాధ్యమం మాత్రమే కాదని, తెలుగు జాతి గర్వకారణం, ఆత్మీయత, భారతీయ సంస్కృతికి వెలుగునిచ్చే అద్దమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలుగు మహా కవి, భాషా సంరక్షకుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఏటా ఆగస్టు 29న తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. మన భాషలోని మహోన్నతిని, సంస్కృతిని, వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు చేరవేయడం లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అత్యంత మధురమైన భాషగా పేరుగాంచిన తెలుగు నేడు డిజిటల్ యుగంలో కూడా తన ప్రత్యేకతను కాపాడుకుంటూనే ప్రతి పౌరుడు తన ఇంట్లో, తన వృత్తిలో, తన భావప్రకటనలో తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని, భాష నిలిస్తేనే సంస్కృతి నిలుస్తుంది, సంస్కృతి నిలిస్తేనే సమాజం నిలుస్తుందని పేర్కొన్నారు.

**మేజర్ ధ్యాన్ చంద్ జీవితం యువతకు ఆదర్శం..** అలాగే దిగ్గజ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఆగస్టు 29న జాతీయ క్రీడ దినోత్సవం కూడా నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహిస్తుందని వివరించారు. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి అందించిన కీర్తి, గౌరవం నేటికీ స్ఫూర్తిదాయకమని, యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## రికార్డు స్థాయిలో ఒకే రోజు 100 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి మంత్రి ఆనం

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



**నెల్లూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 100 మంది బాధిత కుటుంబ లబ్దిదారులకు సుమారు రూ.83.34 లక్షలు విలువైన చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నాం. తమ ప్రభుత్వ హయాంలో 2024 ఆగస్టు నుండి ఇప్పట ఇవరకు ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో 381 కుటుంబాలకు 4.20 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేశామన్నారు.

## ప్రజల్లో విశ్వాసం పెరిగేలా పనిచేయాలి

**- రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**



**నెల్లూరు క్రైం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో గత మూడేళ్ల కాలంలో క్రైమ్ ఏ విధంగా ఉందో పరిశీలించారు. నేర నియంత్రణకు తీసుకోవలసిన విషయాల పై పోలీసు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేసి, దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలోనే మొదటి స్థానంలో లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో, మిస్సింగ్ కేసులు ఛేధనలో సమర్ధవంతంగా పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందించి,భద్రత, భరోసా, నమ్మకంగా కలిగించేలా విధులు నిర్వహించాలని, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతగా కృషి చేయాలనికోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు. ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించవద్దని, అతిక్రమిస్తే ఆస్తులు జప్తులు చేయాలని ఆదేశించారు. మిస్సింగ్, బాడీలీ ఆఫెన్స్, మర్డర్, అనుమానాస్పద మరణాలు, హత్యాయత్నాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దోపిడీ, దొంగతనం కేసులలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఛేధించాలని ఆదేశించారు. తీవ్ర నేరాల కేసులలోని ముద్దాయిలకు కోర్టులో కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేసులలో పాత నేరస్తులై ఉండి ప్రస్తుతం యాక్టివ్‌గా ఉన్న వారిపై నిఘా పెంచాలని సూచించారు. ఈగల్ బృందాన్ని సమన్వయం చేసుకుంటూ గంజా అమ్మేవారు, సేవించే వారిపై నిఘా పెట్టి, నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు. బానిసైన వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. రహదారి ప్రమాదాలు నియంత్రించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచాలని ఆదేసించారు. సైబర్ సెల్‌ను బలోపేతం చేయాలని, అధికారులకు శిక్షణ ఏర్పాటు చేయాలని సూచన. కేసుల దర్యాప్తులో ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని కేసులను దర్యాప్తు చేయాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్‌శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా యస్.పి. జి. కృష్ణ కాంత్, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, ఎస్‌బి టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, డిఎస్పీలు, టౌన్ సిఐలు, పిసిఆర్ సిఐ, ఆర్ఐ (అడ్మిన్), ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బొబ్బల కుటుంబసభ్యులకు కాకాణి పరామర్శ



**నెల్లూరు రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త** నెల్లూరు నగర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బల శ్రీనివాసుల యాదవ్ పై అక్రమ కేసులు బనాయిం చడంతో, ఆందోళన చెందుతున్న శ్రీనివాసుల యాదవ్ కుటుంబ సభ్యులను నెల్లూరురూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఆనం విజయకుమార్‌రెడ్డి , శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి, ధైర్యం చెప్పి, అండగా నిలుస్తామని భరోసా కల్పించిన ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

## త్వరితగతిన భూసేకరణను చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశం**



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 28, ప్రభాతవార్త** జిల్లాలో అవసరమైన భూసేకరణను త్వరితగతిన చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ల్యాండ్ ఎక్విజేషన్పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడికుడి శ్రీకాళహస్తి బ్రాడ్ గేజ్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే భూమిని ఇచ్చిన వారికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆయన సూచించారు. రైలు ఓవర్ బ్రిడ్జిలు రైలు అండర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు సంబంధించి పనులు వేగవంతం చేయాలన్నారు. బుచ్చి దగదర్తి రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ఏర్పాటు, గిలకపాడు, వీరయ్యపాలెంలో మంచినీటి పైపులైను అదే విధంగా వినుమురులో మంచినీటి పైపులేని ఏర్పాటుపై సమీక్షించారు. ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బద్వేలు నుంచి నెల్లూరు వరకు ఫేస్ వన్, ఫేస్ టు కింద నేషనల్ హైవే ఏర్పాటుకు సంబంధించి భూ సేకరణ తదితర అంశాలను చర్చించారు. అవసరమైన చోట అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, రెవిన్యూ డివిజన్ అధికారులు పావని, అనూష వంశీకృష్ణ డిఐఈపిసి మెంబర్ భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కస్టడీకి నిడిగుంట అరుణ



**కోవూరు , ఆగస్టు 28 ప్రభాతవార్త :** ఒం గోలు జైలులో రిమాండ్ ఖైదీగా ఉ న్న లేడీ డాన్ నిడిగుంట అరుణను కోర్టు ఉత్తర్వుల మేరకు గురు వారం కోవూరు పోలీ సులు తమ కస్టడీలోకి తీసు కున్నారు. ఈ మేరకు మూడు రోజులపాటు అరుణను కోవూరు పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారులు కీలక సమాచారం చేపట్టేలా చర్యలు తీసు కోవడం జరుగుతుంది. ముఖ్యంగా రౌడీ షీటర్ జీవిత ఖైదు అనుభ విస్తున్న శ్రీకాంత్ పెరోల్ ఘటనలో అరుణ కీల కంగా పని చేయడం విధితమే. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరుణదగ్గర పూర్తి స్థాయిలో సమాచారం రాబట్టేందుకు కోవూరు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ మూడు రోజుల పాటు శ్రీకాంత్ పెరోల్‌కు సంబంధించిన కీలక సాక్ష్యాన్ని సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

## జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాల్లో 100 టీఎంసీల నీటి నిల్వలు

- జిల్లా సాగునీటి రంగంలో ఇది నూతన అధ్యాయం
- మొదటి , రెండు పంటలకు పుష్కలంగా నీరు ఇచ్చాం
- నదుల అనుసంధానికి సీఎం బృహత్తర ప్రణాళిక
- భవిష్యత్తు తరాలకు సమృద్ధిగా నీటిని అందించడమే ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు,ఆగష్టు28,ప్రభాతవార్త- వైద్యం** జిల్లాలో ఎన్నడూ లేని విధంగా రెండో పంటకు నీళ్లు ఇచ్చిన తర్వాత కూడా సుమారు 100 టీఎంసీల నీరు నిల్వ ఉండడం నెల్లూరు జిల్లా సాగునీటి రంగంలో ఒక నూతన అధ్యాయమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితిపై మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలోని ప్రధాన జలాశయాలైన సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 90నుంచి 100 టీఎంసీల సమృద్ధి నీటి నిల్వలతో కళకళలాడుతున్నాయని చెప్పారు. ఇది రైతాంగానికి జిల్లా ప్రజలకు శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో చేపట్టిన సమర్థవంతమైన సాగునీటి నిర్వహణ వలన నేడు జిల్లాలో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో ఉ న్నట్లు మంత్రి వివరించారు. దాదాపు ఉమ్మడి నెలూ ్లరు జిల్లాతో పాటు సత్యవేడు, శ్రీకాళహస్తిని కలు పుకొని మొదటి పంటకు దాదాపు ఆరు లక్షల ఎక రాలకు నీళ్లిచ్చినట్లు చెప్పారు. సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టుల్లో మొదటి పంట తరువాత కూడా రెండవ పంటకు నీళ్లు అందించినా ఇంకా మిగులు నీళ్లు ఉన్నాయన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా సత్య వేడు శ్రీకాళహస్తి కలిపి రెండో పంటకు ఐదు లక్షల 24 వేల ఎకరాలకు , ఒక్క నెల్లూరు జిల్లాలో దా దాపు నాలుగు లక్షల ఎకరాలకు రెండో పంటకు నీళ్లు ఇచ్చినట్లు చెప్పారు. రెండో పంట చివరి దశకు వచ్చిందన్న మంత్రి, మరో 20 రోజుల్లో వరి కోతలు మొదలవుతున్నాయని చెప్పారు. సోమశిల జలాశయంలో 59 టీఎంసీలు, కండలేరు, తెలుగు గంగలో 35 టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నట్లు చెప్పారు. ఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా, ప్రతి పంటకు నీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. రైతన్నలు కూడా ప్రతి నీటి చుక్కను ఉపయోగించుకోవాలి గాని అనవసరంగా వృధా చేయకూడదని మంత్రి విజ్ఞప్తి చేశారు. సముద్రంలోకి ఒక్క చుక్క నీరు కూడా వృధాగా పోకూడదని ప్రాజెక్టులు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ వర్షాకాలంలో వచ్చే వర్షాల వల్ల ఈ రిజర్వాయర్లు అన్ని సమృద్ధిగా నీటిని నింపడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కృష్ణ, గోదావరి, నెన్నా నదుల అనుసంధానం చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు ఒక బృహత్తర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. నదుల అనుసంధానానికి దాదాపు 84 వేల కోట్ల రూపాయల నదుల అనుసంధానానికి ఖర్చవుతుందన్నారు. సరిహద్దు రాష్ట్రాలతో కూడా నీటి ప్రాజెక్టుల విషయమై సీఎం చర్చిస్తున్నారని మంత్రి చెప్పారు. అతి త్వరలోనే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పూర్తవుతుందన్నారు. త్వరలోనే బనకచర్ల ప్రాజెక్టు కూడా వినియోగంలోకి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తు తరాలకు సమృద్ధిగా నీరు అందించాలని దృఢ సంకల్పంతో పని చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సోమశీల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవచౌదరి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కంపెనీలు ఏర్పాటుకు చర్యలు



- విద్యుత్ కోతలకు పరిశ్రమల వారికి ముందస్తు సమాచారం
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ మీటింగ్ సమావేశం

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 28, ప్రభాతవార్త** పారిశ్రామికవాడలు, ఇండస్ట్రియల్ పార్కుల వద్ద విద్యుత్ కోతలు విధించునప్పుడు పరిశ్రమల వారికి ముందస్తు సమాచారం సంబంధిత విద్యుత్ శాఖ తప్పకుండా ఇవ్వాలని పారిశ్రామిక నష్టం జరగకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ మీటింగ్ జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సింగిల్ డెస్క్ పోర్టల్ కింద 2723 దరఖాస్తులు రాగా అందులో 2432 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని 21 దరఖాస్తులు తిరస్కరించగా 270 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. రిజెక్ట్ అయిన దరఖాస్తులకు సంబంధించి సంబంధిత శాఖలు తగు వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. పెండింగ్ అప్లికేషన్ ఎక్కువగా ఉన్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ,లీగల్ మెట్రాలజీ శాఖలు వాటిని మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మెగా ప్రాజెక్టుల ద్వారా 13599 మందికి మరియు పెద్ద పరిశ్రమల ద్వారా 5557 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. వరల్డ్ బ్యాంక్ సపోర్ట్ చేస్తున్న ర్యాంపు కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృత స్థాయిలో చేపట్టాలన్నారు. దానికి సంబంధించిన వర్క్ షాపులు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఇండోసల్ ప్రైవేట్ లిమిటెడ్జ్ జాసన్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, ఉత్కర్ష అల్యూమినియం దాతునిగాం లిమిటెడ్, క్రిబ్కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ఆర్సి ఎకోటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ తదితర కంపెనీలు ఏర్పాటుకు సంబంధించి పురోగతిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రైమ్మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో 124 దరఖాస్తులను ఫిజికల్‌గా గ్రౌండ్ చేయడం జరిగిందని అదే విధంగా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు తరఫున 42 దరఖాస్తులను గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామును వేగవంతం చేయాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. పరిశ్రమలకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయవలసిందిగా ఆయన సూచించారు. ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ కూడా మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్, ఏపీఐఐసీ జెడ్. ఎం శివకుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు పావని, అనూష, వంశీకృష్ణ, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వయోజనులను అక్షరాస్యులుగా తీర్చండి



**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 28,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తిం చాలని కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ మాధురి సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర (న్యూ ఇండియా లిట రసీ ప్రోగ్రాం) కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ వి భాగంలో సచివాలయ వార్డు ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శులు, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెస్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ప్రభుత్వ నిర్దేశాల మేరకు “అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ“ (ఉల్లాస్) అమలులో భాగంగా అక్షర ఆంధ్ర అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమం అమలులో భాగంగా నగర వ్యా ప్తంగా నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వయోజన విద్య అందించాల్సిన వ్యక్తుల వివ రాలను సేకరించాలని సూచించారు. మెప్మా విభాగం నుంచి ఉపాధ్యాయులను ఎంపిక చేయడంతో పాటు,పి 4 కార్యక్రమం అమలులో భాగంగా మార్గదర్శకులుగా మారిన ప్రజల నుంచి స్వచ్ఛందంగా బోధన అం దించే వ్యవస్థను రూపొందించేలా చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. గుర్తించిన ప్రజలందరికీ వయోజన విద్యకు అవసరమైన శిక్షణ తరగతులు నిర్వ హించేందుకు అవసరమైన ఉల్లాస్ మొబైల్ యాప్, దీక్ష పోర్టల్ తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు.నెలవారీ సమీక్ష సమావేశాలను అధికారులు అందరితో నిర్వహించిపురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించేలా అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సమీక్షా సమావేశంలో అడల్ట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ మస్తాన్ రెడ్డి, సూపర్వైజర్ లు రాజశేఖర్, కృష్ణ కిషోర్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం యువకుడు బలి



**ఇందుకూరుపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త** ఇందుకూరుపేట విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో యువకుడు బలి అయిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని లేబూరు గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలను తిలకించేందుకు మిద్దె పైకి ఎక్కిన ఉప్పల ప్రశాంత్(25) 11 కేవీ విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందారు. రక్షించబోయిన శారదమ్మ అనే మహిళ తీవ్ర గాయాలతో నెల్లూరు జై భారత్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. ప్రశాంత్ తండ్రి ఉప్పల పెంచలయ్య ఇద్దరు హెచ్‌పీ గ్యాస్ డెలివరీ బాయిలుగా పని చేస్తూ జీవనం సాగిస్తుండేవారు. తండ్రి పెంచలయ్య గత ఆరు మాసాల కిందట చనిపోవడంతో కుటుంబ భారం అంతా ప్రశాంత్ మీదే పడింది. ఒక్కగానొక్క కొండుకు చనిపోవడంతో తల్లి హాజరత్తమ్మ కన్నీరుమున్నీరవుతూ అనాదిగా మారింది. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో వినాయక చవితి రోజు యువకుడు చనిపోవడంతో లేబూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. 11 కేవీ విద్యుత్ వర్లు నివాసాల మధ్యలో రబ్బర్ స్లీవ్ లేకుండా ఏర్పాటు చేయడం ఏమిటి అని గ్రామస్తులు ఎన్ని సార్లు విద్యుత్ సిబ్బందిని అడిగిన పట్టించుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోనే లైన్ ఇన్‌స్పెక్టర్, జేఎల్ఎం స్థానికంగా నివాసం ఉండాలి, సబ్ స్టేషన్‌లో ఉండే వాచ్‌మెన్‌కి పూర్తి బాధ్యతలు అప్పచెప్పి వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. మండలంలోని అన్ని సబ్ స్టేషన్ పరిధిలో ఇదే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు పత్రికా ప్రతినిధులు ఏఈ స్థాయి అధికారులను వివరణ అడగగా దురుసుగా ప్రవర్తించిన సంఘటనలో చాలానే ఉన్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఎస్సై నాగార్జునరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, మంత్రి నారాయణ



**నెల్లూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త -వైద్యం** ప్రపంచ దేశాలలో భారత్ శక్తివంతమైన దేశంగా ఎదగాలని తిరుమల శ్రీవారిని ప్రార్థించినట్లు ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ తెలిపారు. తిరుమల శ్రీవారి నైవేద్య విరామ సమయంలో ఇండియా ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీసీ రాధాకృష్ణన్‌తో పాటు మంత్రి నారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధా కృష్ణన్ శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అంద జేశారు.ఆధ్యాత్మికత ఒక్కటే ఉన్నతమైన మానవ జీవన విధానమని, ఆధ్యాత్మికం వలన స్వీయ నియంత్రణ, క్రమశిక్షణ సిద్దిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్వామి అనుగ్రహంతో దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు. తిరుమల శ్రీవారి ద్శనం అనంతరం తిరుపతిలోని కంచి మఠాన్ని సందర్శించారు. ఆయన వెంట మంత్రి నారాయణ, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి ఉన్నారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామివారి అనుగ్రహం పొంది ఆశీస్సులను అందుకున్నారు. తిరుమల, తిరుపతి పర్యటన అనంతరం రేణిగుంట విమానాశ్రయం నుంచి మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తిరుగు ప్రయాణం అయ్యారు. ఆయనకు మంత్రి పి.నారాయణ, కలెక్టర్ డాఎస్ వెంకటేశ్వర్ వీడ్కోలు పలికారు. బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. బీజేపీ నాయకులు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## నేడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగస్టు 28, ప్రభాతవార్త** నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, డైరక్టర్ల ప్రమాణ స్వీకారం ఈ రోజు ఉదయం 10గంటలకు నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న చెరుకుపల్లి పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో జరగనుంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సూచనలు మేరకు పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముస్తాబైంది. సుమారు 2000 మంది టీడీపీ, కూటమి నేతలు, కార్యకర్తలు ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేలా వ్యూహరచన చేశారు. నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కిరీటాన్ని దక్కించుకున్న మనుబోలు శ్రీధర్‌రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు కావడంతో తన ప్రమాణ స్వీకారానికి భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. అడుగడుగునా స్వాగత ఫ్లెక్సీలను పెట్టారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలకు భోజన ఏర్పాట్లు కూడా చేపట్టారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు చైర్మన్ పదవినిచ్చి ప్రత్యేక గుర్తింపునిచ్చిన సందర్భంగా ఈ ప్రమాణ స్వీకారాన్ని వేడుకగా నిర్వహించేందుకు నూతన చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి సమాయత్తమయ్యారు. కూటమిలోని నాయకులు, కార్యకర్తలు ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని, చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 30న అక్షరాస్యత వలంటీర్ల శిక్షణ



**కోవూరు , ఆగస్టు 28 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మంది రంలో ఈ నెల 30వ తేది జరగనున్న అక్షరా స్యత వలంటీర్ల శిక్షణా శిబిరాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు . స్థానిక ఎంఎం డీవో కార్యాలయంలో గురు వారం ఎంఈవో రహీ మ్‌తో ప్రత్యేక సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత సంబంధించి వలంటీర్లకు ఒక్కరోజు పాటు శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, రెండు బ్యాచ్‌లుగా ఈ శిక్షణా శిబిరాలు జరుగుతాయని ఈ శిక్షణా సదస్సుకు వలంటీర్లు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై ఎంఈఓతో సమీక్షించారు.

## ప్రభుత్వంతో చర్చలు సఫలం



**కోవూరు , ఆగస్టు 28 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఐసీడీఎస్ డైరెక్టరేట్ కార్యాలయంలో జరిగిన చర్చలు పూర్తిగా సఫలమయ్యాయని జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వై. సుజాత తెలిపారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఆమె మాట్లా డుతూ ఈ సమీక్షలో అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర జిల్లా నాయకులతో పాల్గొన్నారని, తాము ఇచ్చిన కోర్కెల్లో ప్రధాన కోరిక మాత్రం సఫలం కాలేదని, అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలని తాము అడిగినా.. దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మూడు నెలల్లో చెబుతామని హామీ ఇచ్చారన్నారు. మిగిలిన కోరికల్లో సెప్టెంబర్ నెలాఖరులోగా 5జీ నెట్‌తో కొత్త ఫోన్లు ఇస్తారని, చట్టప్రకారం అంగన్‌వాడీలకు గ్రాడ్యువిటీ అమలు చేస్తారని, వేసవి సెలవులను నెల రోజులు ఇచ్చేలా చేస్తారని, పెన్షన్ పంపిణీ చేయాల్సిన అవసరం లేదని, అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తారని, బాలసంజీవని యాప్‌లో ఇన్ ఔట్ ఎఫ్ఆర్ఎస్ కిట్స్ మాత్రమే నమోదు చేయాలని చెప్పారని, ఇందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మార్చినందుకు ఐసీడీఎస్ డైరెక్టర్‌కు కూడా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు తాము ఇచ్చిన సెల్‌ఫోన్లు మరలా తిరిగి తీసుకుని శుక్రవారం నుంచి యాప్‌లో నమోదు చేస్తామని ఈసందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కోవూరు మండల యూనియన్ అధ్యక్షులు విజయమ్మ, సుభాషిణి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా గ్రామోత్సవం



**కోవూరు , ఆగస్టు 28 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న వరసిద్ది వినాయక స్వామి నవరాత్రి మహోత్సవాలు బుధవారం రాత్రి ముగిశాయి. ఈ మేరకు గురు వారం తెల్లవారుజాము వరకు కోవూరు పురవీధుల్లో స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని కన్నులపండువగా అత్యంత వైభవంగా దండి సురేష్ వారి సోదరులు, కుటుంబ సభ్యులు మిత్రులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ ఊరేగింపు సమయంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు.

## వైభవంగా వినాయకునికి పూజలు



**కోవూరు , ఆగస్టు 28 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి మండల వైసీపీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి కుటుంబ సభ్యులతో సహా ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమయపాలన తప్పనిసరి



**కోవూరు , ఆగస్టు 28 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం నిర్దేశించిన వేళలు తప్పక పాటించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకో వాలని సీడీపీవో శారద అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం కోవూరు, బుచ్చి మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల 10వ తేది లోగా కేంద్రాలకు వస్తున్న చిన్నారులకు బరువు , ఎత్తు తూచి సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. బరువు తక్కువున్న చిన్నారుల వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెఫర్ చేసి వారు ఇచ్చిన సలహాలు సూచనలు తల్లిదండ్రులు పాటించేలా చూడాలన్నారు. అదేవిధంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా చిన్నారులకు అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఉమా, సుమిత్ర, ప్రమీల, నిర్మల, తదితరులు ఉన్నారు.

## వైభవంగా అన్నదానం



**కోవూరు , ఆగస్టు 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధి లోని కనకదుర్గమ్మ గుడి ప్రాంతంలో దుర్గా గణేష్ యువసేన ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు గురువారం పడుగుపాడు సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, భాగ్యలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**వింజమూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిధిలోని నందిగుంట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బైక్‌పై బుధవారం రాత్రి నందిగుంట నుండి వింజమూరుకు వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మరొక మహిళకు కాలు విరిగిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నందిగుంట నుండి బైక్‌పై ఇంజనీరింగ్ ఫైనరల్ ఇయర్ చదువుతున్న చిలకల విష్ణువర్ధన్‌రెడ్డి ఆఫీజ్ చిలకల రాజశేఖర్‌రెడ్డి ముగ్గురు బైక్‌పై బుధవారం రాత్రి వింజమూరుకు వస్తున్నారు. జాగీర్ వనం దగ్గరికి రాగానే జామాయిల్ తోట వద్ద గుడారంలో ఉంటున్న భార్యభర్తలిద్దరిని ఆ సమయంలో రోడ్డుపై ఉండడంతో వారిని ఢీకొట్టడంతో బైక్ పైన ఉన్న ముగ్గురిలో బైకు నడుపుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలుకాగా నెల్లూరులోని వైద్యశాలలో ఐసీయులో చికిత్స పొందుతున్నాడు. మహిళకు కాలు విరిగి పోయింది. వెంటనే చనిపోయిన వ్యక్తితో పాటు తీవ్రంగా గాయపడిన వ్యక్తిని నెల్లూరుకు తీసుకెళ్లగా విష్ణువర్ధన్‌రెడ్డి మృతి చెందాడని మరో వ్యక్తి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని బిల్ కలెక్టర్ మృతి



**కావలి, ఆగస్టు 28, ప్రభాతవార్త:** కావలి మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ రసూల్ (53) ని గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందడం జరిగింది కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకుకావలి పట్టణం, జెండావీధికి చెందిన షేక్ రసూల్ కావలి మున్సిపాలిటీ నందు బిల్ కలెక్టర్ గా నిర్వహిస్తున్నారని తెలియజేశారు, మృతుడికి భార్య,ఇద్దరు మగ పిల్లలు,ఒక ఆడ పిల్ల సంతానం ఉన్నట్లు తెలియజేశారు,మృతుడికి మృతుడు భార్య అయిన ముజీబాకు మనస్పర్ధలు కారణంగా 10 సం ల కిందట విడిపోయి, మృతుడు ఇద్దరు కుమారులుతో వాళ్లఅమ్మ దగ్గర ఉన్నట్టు తెలియజేశారు, మృతుడు భార్య కుమార్తెతో కలసి వేరుగా ఉంటున్నట్లు తెలియజేశారు, బుధవారం కావలి,మద్దూరు పాడు సమీపంలో ఉన్న ఆర్కె డాబా దగ్గర గల ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీద జాతీయ రహదారిపై ఒంగోలు వైపు నుండి నెల్లూరు వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం డి కొనడం జరిగిందన్నారు, మృతుడికి బలమైన రక్తగాయాలై మృతి చెందడంతో మృతుడు కుమారుడైన అల్తాఫ్ కావలి రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్సై బాజిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## సీజనల్ వ్యాధులపై పాడి రైతులకు అవగాహన పెంచాలి



**కోవూరు , ఆగస్టు 28 ప్రభాతవార్త :** ప్రధానంగ ఆపాడి రైతులకు ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై సంబంధిత పాడి రైతులకు అవగాహన కల్పించేలా సంబంధిత పశు వైద్యులు , పశు సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్ పశువైద్యశాలలో గురువారం కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన పశు వైద్యులు, గ్రామ పశు సహాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మాట్లాడుతూ ప్రధానంగా పెయ్యదూడల పథకం కింద కృత్రిమ గర్భధారణకు రైతులు రూ. 500 చెల్లించేవారని, ప్రస్తుతం ప్రభుత్వం దానికి కేవలం 150 రూపాయలు చెల్లిస్తే సపరిపోతుందని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పశు వైద్యులు, గ్రామ పశు సహాయకులు సంబంధిత పాడి రైతుల్లో మేలుజాతి దూడల ఉత్పత్తి మరింత పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో దండిగుంట పశు వైద్యులు డాక్టర్ గౌతమ్, వేగూరు పశు వైద్యులు డాక్టర్ సుష్మ, లేగుంటపాడు పశు వైద్యులు డాక్టర్ షబానా, విడవలూరు పశు వైద్యులు డాక్టర్ ప్రీతి సాల్మన్, శివకుమార్, రెండు మండలాలకు సంబంధించిన పశు సహాయకులు ఉన్నారు.

## వినాయక చవితికి తులబంధుల సేవా కార్యక్రమం



**సీతారామపురం ఆగస్టు 28 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయితీ పరిధిలోని అయ్యవారిపల్లి,గౌతమ్‌నగర్ ,వడ్లవారి పల్లి,గ్రామాలలో పలు చోట్ల నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలకు నాసేవ, నాకోసం ,నావంతు రాష్ట్ర కమిటి మెంబర్ ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు బోగినేని కాశీరావు సలహా మేరకు అయ్యవారిపల్లి జనసేన నాయకుడు తుల బోందుల సురేష్ అండగా నిలిచారు. గ్రామంలో అన్నదానం అయ్యవారిపల్లి మెయిన్ రోడ్డు వద్ద వడ్లవారిపల్లి గ్రామానికి వినాయక బొమ్మలను గౌతమ్‌నగర్‌లో జరిగేవినాయక ఉత్సవాలకు డెకరేషన్ లైటింగ్‌లను ఏర్పాటు చేయించారు. అయ్యవారిపల్లి పంచాయితీ అభివృద్ధిలో భాగంగానే గత కొన్ని సంవత్సరాలుగా సొంత నిధులతో పలు సేవా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కులబంధల సురేష్ తెలిపారు.

## నిరక్ష్యరాస్యత నిర్మూలనే లక్ష్యంగా సాగుదాం



**సీతారామపురం ఆగస్టు 28 ప్రభాతవార్త :** నిరక్ష్యరాస్యత నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్షర ఆంధ్ర కార్యక్రమం పై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో న్యూఎల్ఎల్ అక్షర అంధ్ర మండలస్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. అక్షరాస్యతతో వెనుకబడి ఉన్న రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమస్థాయిలో నిలబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని సిబ్బంది ప్రతి ఒక్కరు తమ పరిధిలో నిరక్ష్యరాసుల జాబితాను తయారు చేసి వారందరికి కనీస విద్యా ప్రమాణాలు తెలిసేలా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్‌వలీ అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్ వైజర్ అంకారావు, ఎపిఎం శ్యామలాదేవి, తదితర మండల గ్రామ స్థాయి అధికారులు టీచర్ వాలింటర్లు పాల్గోన్నారు.

## ఉపాధ్యాయుల సర్టిపికేట్ వేరిపికేషన్‌లో యం.టి.ఎ సేవలు



**రాపూరు, ఆగష్టు28ప్రభాతవార్త :** డిఎస్సీ 2025 ఉపాధ్యాయ ఎంపికలో బాగంగా నెల్లూరు విక్రమ సింహపురి విఆర్ కళాశాల నందు జరిగిన నూతన ఉపాధ్యాయుల సర్టిపికేట్ పత్రాల పరిశీలనలో మహాజన్ టీచర్జ్ అసోషియేషన్ అందించిన సేవలు ఎనలేనివని రాపూరు మండల మాదిగ ఉద్యోగ సమాఖ్య ఆద్యక్షుడు కోత్త పెంచలయ్య తెలిపారు. యంఇఎప్‌తో పాటు టీచర్స్‌సంఘం కూడా వుంటే బావుంటుంది అనుకుంటున్న క్రమంలో మహాజన్ టీచర్స్ అసోషియేషన్ స్థాపించడం, సర్టిపికేట్ వేరిపికేషన్‌లో యంటిఎ సత్తా సాటి మాదిగ అభ్యర్థులతో పాటు మిగతా కులాల అబ్యర్థులకు కూడా సర్టిపికేట్ జిరాక్స్ కాపీల మీద అసిస్టేషన్ చేసి ధైర్యం చెప్పి సేవలు అందించడం జరిగిందని తెలిపారు. మహాజన టిచర్స్ అసోషియేషన్ జిల్లా నాయకత్వంనకు, రాష్ట నాయకత్వం నకు ఈ సందర్బంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించా



**ఆత్మకూరు, ఆగస్టు 28 , ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గంలోని అర్హులైన దివ్యాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని వైఎసిపి నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు నియో జకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌ర ఎడ్డి ఆదేశాలతో నియోజకవర్గంలోని పలు మండ లాల్లో ఎంపిడిఒలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధివంచితులైన దివ్యాంగుల పట్ల మానవతాదృక్పథంతో ఉండాల్సింది బదులు వారిని తీవ్రంగా వేదిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం అన్యాయమన్నారు. విధివంచితులైన దివ్యాంగులు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్నారని అలాంటివారికి పెన్షన్లు రద్దు చేయడం దారుణమన్నారు. వైసిపి ప్రభుత్వంలో దివ్యాంగుల కోరిక మేరకు ఒక నిర్ణీత షెడ్యూల్‌ప్రకారం సదరం క్యాంప్‌లు పెట్టి వైద్యులతో అన్ని పరిక్షలు నిర్వహించి పెన్షన్లు ఏర్పాటు చేశారన్నారు. 80శాతానికి పైగా వైకల్యం కళ్ళముందు కనిస్తున్నా పెన్షన్ రద్దు చేయడం తీవ్ర విచారకరమన్నారు. తొలగించిన దివ్యాంగుల పెన్షన్లు తక్షణమే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్లు తొలగింపుపై వైసిపి నేతల ఆందోళన



**సంగం ఆగష్టు 28 ప్రభాతవార్త :** సంగం మండలంలో పెన్షన్లు తొలగింపుపై వైసిపి నాయకులు ఎంపిడిఒ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. మండలంలో తొలగించిన 105 పెన్షన్లు తిరిగి కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాయలంలో ఏఒకి వినతి పత్రం అంద జేశారు. ఈకా ర్యక్ర మంలో వైసిపి మండల పార్టీ అద్యక్షులు పులగం శంకర్‌రెడ్డి ,సీనియర్ నాయ కులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి, మధుసూదన్‌రెడ్డి,చందు, పలువురు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## కాణిపాకంలో మంత్రిని ఆనంను కలిసిన మండల కన్వీనర్



**చేజర్ల ఆగష్టు 28 ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డితో కలిసి కాణిపాక వినాయక స్వామి దర్శించుకున్న చేజర్ల మం డలటిడిపి అద్యక్షులు షేక్ సిరా జుద్దీన్,మంత్రి ఆనం కాణిపాక వినాయకుడుకి పట్టువస్త్రాలు సమ ర్పిస్తున్న నేపద్యంలో చేజర్ల మం డల టిడిపినాయకులు కలుసు కొని దర్శనం చేసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో వారి వెంట టిడిపినాయకులు ఆర్యవైశ్యసంఘ నాయకులు దేవతి రమేష్‌బాబు, భారత మహాసేన అద్యక్షులు జువ్విగుంట బాబు ఉన్నారు.

## మధ్యాహ్నం భోజన పథకాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మున్సిపల్ పాఠశాల....



**కావలి ఆగస్టు 28, ప్రభాత వార్త:** కావలి వైకుంఠపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు పెట్టవల సిన మిడ్ డే మీల్స్ ను గురువారం విద్యార్థులకు పెట్టలేదని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళన వ్యక్తం చేశారు పిల్లలు తినే ఆఒక్క పూట భోజనం కూడా సరిగా పెట్టడం లేదని తెలిపారు మధ్యాహ్నం భోజనం వండకపోవడంతో పిల్లలు ఆకలితో అలమటిస్తున్నారని తెలియజేశారు వంట మనిషి కోటేశ్వరమ్మ తన ఇష్టం వచ్చినప్పుడు పాఠశాలకు వస్తుందని టైంకు వంటవండకపోవడం వలన పిల్లల ఆరోగ్యం ఏ విధమైపోతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు ఉపాధ్యాయులు ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వంటమనిషి కోటేశ్వరమ్మను విధుల నుండి వెంటనే తప్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు ఈ సమస్యను వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరారు విద్యార్థులు పస్తులు ఉండకూడదని ఉపాధ్యాయులు హోటల్ నుంచి భోజనం తెప్పించి తినిపించడం జరిగిందని, మధ్యాహ్నం భోజనంలో అన్నం,కూరలు సరిగా ఉండడం లేదని విద్యార్థులు తెలియజేశారు



## ఎరువులు దుకాణాలు ఆకస్మిక తనిఖీలు



**సైదాపురం, ఆగష్టు 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సైదాపురం, మర్లపూడి గ్రామాల్లో ఎరువుల దుకాణాలను అంతర్గత బృందంలో భాగంగా ఏడీఏ ఎస్టీఎల్ కన్నయ్య, నెల్లూరు ఎంఈఓ నాగమోహన్, మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి, గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కన్నయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఎరువుల నిల్వ, పలు రికార్డులను వారు పరిశీలించారు. ఎవరైనా ఎరువుల దుకాణాల్లో పురుగు మందులు అధిక ధరలకు అమ్మినా, యూరియా కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎరువుల దుకాణంలో తప్పనిసరిగా స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.

## కోవూరు ఏజీపీగా న్యాయవాది షేక్ సలీమ్ బాషా



**కోవూరు , ఆగస్టు 28 ప్రభాతవార్త :** కోవూరు ప్రిన్సిపల్‌జనియర్,. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులకు సంబంధించి న్యాయవాది షేక్ సలీమ్ బాషాను ప్రభుత్వం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి గురువారం ఆదేశాలు కూడా అందాయి. సలీమ్ బాషా మూడు సంవత్సరాల పాటు ఏజీపీగా బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ మేరకు ఆయనను సహచర న్యాయవాదులు ప్రత్యేకంగా అభినందించారు.

## గాజుల గణపతి ని దర్శించుకున్న విబిఆర్

**నెల్లూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త –వైద్యం :** నగరంలోని ఏడో డివిజన్ పరిధిలోని లక్ష్మీ మ్రపురం పూర్ణ వీధిలో ఏర్పాటు చేసిన గాజుల గణపతిని గురువారం నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి దర్శించుకున్నారు. 54 వేల గాజులతో అద్భుతంగా అలంకరించిన విగ్నేశ్వరునికి వేమిరెడ్డి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ సభ్యులు వినూత్నంగా గాజులతో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆ స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ఆయన చల్లని దీవెనలతో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేమిరెడ్డి ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత లెకిన్ రెడ్డి, యూత్ లీడర్ మునగా చైతన్య, హేమంత్, మాల కొండయ్య, సాత్విక్, కార్తీక్, శివ, లిజిత్ తదితరులు పాల్గొన్నారు

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ తో కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వేమిరెడ్డి



**నెల్లూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త –వైద్యం :** ఎన్డీఏ కూటమి ఉపరా ష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తో కలిసి నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, పలువురు టిడిపి నేతలు గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనాల సమయంలో కలియుగ ప్రత్యక్ష దైవం, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.ఈ సందర్భంగా వేద పండితులు రంగనాయకుల మండపం వద్ద వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాద వినియోగాలను అందజేశారు. అనంతరం ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ కు రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, నెల్లూరు నగర కార్పొరేటర్లు కర్తం ప్రతా పరెడ్డి, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, పొట్లూరి రామకృష్ణ, గణేశం వెంకటేశ్వర్లు, సయ్యద్ ఇంతియాజ్ రోజ్దార్ పాల్గొన్నారు

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ



**కావలి, ఆగష్టు 28, ప్రభాతవార్త:** విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా షహిద్ చౌక్ (బషీర్ బాగ్) వద్ద 2000 సంవత్సరం ఆగష్టు28 తేదీన పోలీసులు జరిపిన కాల్పుల్లో అశువులు బాసిన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి లకు వామపక్ష పార్టీల కార్యకర్తలు కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నందు గురువారం ఘనంగా జోహార్లు అర్పించారు.అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు దమ్ము దుర్గా బాబు, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా నాయకురాలు ఎల్ శ్యామల లు మాట్లాడారు విద్యుత్ ఉద్యమ అమరవీరులారా ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశం ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం త్రూణప్రాయంగా ప్రాణాలు అర్పించిన మీకు మా విప్లవ జోహార్లు మీ త్యాగాలను వృధా కానివ్వమని మీరు చూపిన సమరసిల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం సాగిస్తున్న మోడీ ప్రధాని అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్తు చార్జీలు, ట్రూ ఆప్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై కృష్ణమోహన్, బి. కృష్ణయ్య, సిపిఐ నాయకులు పి. బోస్, వెంకటేశ్వర్లు, మాజీ ఉపాధ్యాయ నాయకులు గురునాథ శర్మ ,వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి మృతి పై అనుమానం



**కావలి, ఆగష్టు 28 ప్రభాతవార్త:** కావలి ముసునూరు లో నివాసముంటున్న గొట్టిపాటి విజయలక్ష్మి (59)మృతి అనుమానంగా ఉందని నెల్లూరు బీవీ నగర్ సాయిబాబా గుడి దగ్గర నివాసం ఉంటున్న మృతురాలి చెల్లెలు స్వర్ణ రాధిక గురువారం కావలి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు మృతురాలు గొట్టిపాటి విజయలక్ష్మి తల్లిదండ్రులది బోగోలు మండలం, బుర్రోడుపాలెం గ్రామము అయినట్లు స్వర్ణ రాధిక తల్లిదండ్రులకు మొత్తం ఏడు మంది ఆడపిల్లలు సంతానమైనట్లు తెలియజేశారు, స్వర్ణ రాధిక పెద్ద అక్క అయిన గొట్టిపాటి విజయలక్ష్మి ని సుమారు 40 సంవత్సరాల కిందట కావలి మండలం, ముసునూరులోని గొట్టిపాటి వెంకటేశ్వర్లుకి ఇచ్చి వివాహం చేసినట్లు తెలియజేశారు,వారికి ఇద్దరు ఆడపిల్లలు కిరణ్మయి , స్వర్ణలత సంతానమైనట్లు, ఇద్దరికీ పెళ్లిళ్లు అయినట్లు తెలియజేశారు, మృతురాలి భర్త తేదీ 25.8.2025 న స్వర్ణ రాధికకు మరియు ఇతర అక్కచెల్లెళ్లకు ఫోన్ చేసి మృతురాలి ఆరోగ్యం సరిగా లేదు వచ్చి చూసుకోమని చెప్పినట్లు తెలియజేయడం జరిగిందన్నారు తేదీ 25.8.2025న మృతురాలు చెల్లెలైన అన్నమ్మ వచ్చి చూసి వెళ్ళినట్లు తేదీ 26.8.25 న విజయమ్మ, కమలమ్మ, శోభ, శ్రావణి, రాధిక వచ్చినట్లు తెలియజేశారు, అదే రోజు రాత్రి కమలమ్మ, శ్రావణి ఊరికి వెళ్ళినట్లు, ఆ రోజు రాత్రి విజయమ్మ, శోభ, రాధిక ఉన్నట్లు, తేదీ 27.08.25 న రాత్రి అందరు వెళ్లిపోవడం జరిగిందన్నారు, తేదీ 28.08.25 న మృతురాలి భర్త పిర్యాది అయిన స్వర్ణ రాధికకు మిగిలిన అక్కచెల్లెళ్ళుకు ఫోన్ చేసి మృతురాలు చనిపోయినట్లుగా చెప్ప, వచ్చి చూసిపొమ్మని చెప్పినట్లు తెలియజేశారు, స్వర్ణ రాధిక మరియు అక్కచెల్లెళ్ళు వచ్చి చూసి మృతురాలి మరణంపై అనుమానం ఉన్నట్లు గురువారం కావలి రూరల్ పోలీస్ స్టేషన్ నందు నందు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు కావలి రూరల్ ఎస్సై సిహెచ్ తిరుమల రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## గణేష్ వేడుకల్లో ఎమ్మేల్యే



**కలిగిరి, ఆగష్టు28ప్రభాతవార్త:** కలిగిరి తహశిల్దార్ కార్యలయం సెంటర్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వేడుకల్లో ఉదయగిరి ఎమ్మేల్యే కాకర్ల సురేష్ పాల్గొని యువతను ఆనందాలలో వుంచారు. స్వామి వారికి ప్రత్యేక పూజలో ఎమ్మేల్యే కాకర్ల సురేష్ పాల్గోన్నారు. అనంతరం కలిగిరికి చెందిన సీనియర్ నాయకులు కన్నయ్య దినకర్మ కార్యక్రమానికి హాజరైనారు. మండలంలోని పాపను ముసలి పాళెంలో దోడ్ల వెంకటరత్నమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో అక్కడికి వెల్లి వారి కుటుంబ సభ్యులను పరమా ర్శించారు. ఎమ్మేల్యే వెంట నాయకులు కలిగిరి మండల కన్వినర్ బిజ్జం క్రిష్ణా రెడ్డి, తదితరులున్నారు.

## మంత్రి ఆనంను కలిసి పిఏసిఎస్ చైర్మన్ బూదళ్ళ



**చేజర్ల ఆగష్టు 28 ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని నెల్లూరులోని వారి గృహంలో నూతన చేజర్ల పిఎస్ఎస్ బూదళ్ళ వీరరాఘవరెడ్డి శుక్రవారం కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా పిఎసిఎస్ చైర్మన్ గా ఎంపిక చేయడం పట్ల మంత్రి ఆనం ను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన వెంట సొసైటీ డైరక్టర్లు మదమంచి సుధీర్, ఆరెడ్డుల రామకృష్ణయ్య, ఉన్నారు.

# కావలి ఎమ్మెల్యేపై వైసీపీ నేత కోటేశ్వర రెడ్డి ఫైర్



**నెల్లూరు రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** నెల్లూరు వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ పేర్నెటి కోటేశ్వర రెడ్డి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై వ్యక్తిగతంగా దూషించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. అధికార మదంతో మాట్లాడిన ఆయన మాటలను మహిళలు కూడా అసహ్యించు కుంటున్నారని అన్నారు. వైసీపీ నుంచి టికెట్ రాకపోవడంతో టిడిపి వద్దకు వెళ్లి వేలంలో ఎమ్మెల్యే సీటు కొనుక్కున్న చరిత్ర ఆయనదేనని కోటేశ్వర రెడ్డి ఎద్దేవా చేశారు. అక్రమ మైనింగ్ చేస్తూ కోట్ల సంపాదనపై నీతిమంతుడిగా చెప్పుకోవడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. కావలిలో అడుగుపెడితే తడాఖా చూపిస్తా అంటున్న కావ్య కృష్ణారెడ్డి, కావలి ఆయన జాగీరా? అంటూ ప్రశ్నించారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు.

## కావ్య కృష్ణారెడ్డి చౌకబారు భాష ప్రజలు అసహ్యించుకుంటున్నారు



**నెల్లూరు రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్సిపి మేధావుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి సమీర్ ఖాన్ పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత అరాచకాలు పెరిగిపోయాయని అన్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి భాష ప్రజ లకు అసహ్యం కలిగించే స్థాయిలో ఉందని విమర్శించారు. ఇతరులను దూషించడం, అవహేళన చేయడం కోసం ప్రజలు ఆయనకు ఎమ్మెల్యే పదవి అప్పగించలేదని సమీర్ ఖాన్ స్పష్టం చేశారు. ఎంఎల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయుడిగా ఎన్నోమందికి మార్గదర్శకుడని గుర్తు చేశారు. కావ్య కృష్ణారెడ్డి అక్రమ మైనింగ్ చేస్తున్న వాస్తవాన్ని బయటపెట్టాలని ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై హత్యాయత్నం కేసు నమోదు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇకనైనా కావ్య కృష్ణారెడ్డి భాష, పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే కావలి ప్రజలే తరిమికొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరులో వైసీపీ వాలంటరీ విభాగం బలోపేతం



**నెల్లూరు రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాలంటరీ విభాగం అధ్యక్షులు నాగార్జున యాదవ్ గారు ఈరోజు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో వాలంటరీ విభాగం కమిటీలు ఏర్పాటు గురించి ఆయనతో చర్చించారు. నాగార్జున యాదవ్ మాట్లాడుతూ వైసీపీ వాలంటరీ విభాగానికి నన్ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటాను. ఆయన నాపై ఉంచిన విశ్వాసానికి తగ్గట్టుగా నా శక్తివంచనలేక కృషి చేస్తాను" అని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలో నెల్లూరు జిల్లాలో వాలంటరీ విభాగాన్ని బలోపేతం చేసే దిశగా పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజకవర్గాలు, కందుకూరు నియోజకవర్గంతో కలిపి 11 నియోజకవర్గాల్లో పార్టీ జయకేతనం ఎగురవేసేందుకు వాలంటరీ విభాగం పట్టుదలతో పనిచేస్తుందని నాగార్జున యాదవ్ స్పష్టం చేశారు.

## కావ్య కృష్ణారెడ్డి వ్యాఖ్యలను ఖండించిన యువజన విభాగం నేతలు



**నెల్లూరు రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త** : నెల్లూరు వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, కావలి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చైతన్య, యువజన విభాగం నేతలతో కలిసి పాత్రికే సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున మాట్లాడుతూ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పై కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లా శాంతియుతంగా, నెమ్మదిగా ఉన్నప్పటికీ ఘన విజయాలు సాధించే నాయకుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అని కొనియాడారు. రెడ్‌క్రాస్ చైర్మన్‌గా కరోనా సమయంలో ప్రజలకు అమూల్యమైన సేవలు అందించి గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న వ్యక్తి చంద్రశేఖర్ రెడ్డి అని గుర్తుచేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పిడిఎఫ్ తప్ప మరెవరూ గెలవని స్థానంలో చరిత్ర సృష్టించిన నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి అని తెలిపారు. ఇక చంద్రశేఖర్ రెడ్డి గారి కాలిగోటికి కూడా కావ్య కృష్ణారెడ్డి సరిపోరని ఎద్దేవా చేశారు. అలాగే జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడం కావ్య కృష్ణారెడ్డి దిగజారుడు తనానికి నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలిలో అవినీతి సామ్రాజ్యాన్ని బయటపెట్టే ప్రయత్నం చేసిన ప్రతాప్ కుమార్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టించడం, మీసాలు మెలేసి, తొడలు కొట్టుకోవడమే మగతనం అని చెప్పడం ఆయన అవివేకానికి నిదర్శనం అని వ్యాఖ్యానించారు. కావలిలో జరుగుతున్న గ్రావెల్ దందాలు, మనీ స్కామ్‌ల ద్వారా కొట్టేసిన ముడుపుల గురించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి సమాచారం ఉందని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కావ్య కృష్ణారెడ్డి అవినీతి బాగోతాన్ని బయటపెట్టి చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు.

# 4 వేలు రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ



**కొడవలూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి సహకారంతో మండలంలోని నాలుగు వేల రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని స్థానిక తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం, ఇంకా కొంతమంది కూడా స్మార్ట్ కార్డులు ఇవ్వాలి అవి కూడా 30వ తారీకు వరకు డీలర్లు సమక్షంలో ఆయా గ్రామాల్లో అందజేయడం జరుగుతుందన్నారు.

## విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల శ్రేయస్సుపై ప్రత్యేక దృష్టి



**కందుకూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల శ్రేయస్సు పై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఎంఈఓ కార్యాలయ ఆవరణంలో గురువారం విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణాల కోసం నిర్ధారణ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంఈఓ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ప్రతి నెల రూ. 6 వేలకు పింఛన్, ట్రావెలింగ్ అలవెన్స్ ను పెంచిందన్నారు. యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దివ్యాంగుల చదువు కోసం ప్రత్యేక పాఠశాలలు, భవిత సెంటర్లు ఏర్పాటు చేసి ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించి చదువు చెప్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలంలో వారం వారం ఫిజియోథెరపీ క్యాంపులు ఏర్పాటు చేసి వారికి అవసరమైన చికిత్స చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ క్యాంపు ద్వారా ఎంపికైన వారికి త్వరలోనే అవసరమైన ఉపకరణాలు అందజేస్తామని చెప్పారు. ఏపీసి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. సీఎంఓ పెంచలయ్య మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల అశ్రద్ధ చూపకూడదని.. భవిత కేంద్రాలకు పంపి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ఐఈ కోఆర్డినేటర్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను భవిత కేంద్రానికి క్రమం తప్పకుండా పంపాలని, ఉచితంగా ఫిజియోథెరపీ క్యాంపు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులు అంగవైకల్యాలను జయించి మేధస్సుతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. అనంతరం ఈ శిబిరంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వచ్చిన 100 మంది ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు వైద్యులు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఎం నాగకుమార శర్మ, మాల్యాద్రి, తహశీల్దార్ లావణ్య, ఎంపిడిఓ రత్నజ్యోతి, టిడిపి పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పటూరి శ్రీనివాసరావు, ఉన్నం భాస్కర్, మహిళా నాయకురాలు కె. శైలజ , ఫిజియోథెరఫిస్టు సురేష్, ఐదు మండలాల స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఈ రిసోర్స్ పర్సన్లు, స్థానిక సీఆర్పీలు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించండి



**నెల్లూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త -వైద్యం :** క్షయ, లెప్రసీ, ఎయిడ్స్ తదితర దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని నెల్లూరు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డాక్టర్ ఎస్కే ఖాదర్ వలీ పేర్కొన్నారు. గురువారం ఆయన నెల్లూరులోని రైతు బజార్ రోడ్డు, రామాలయం వీధిలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలోని రికార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెప్రసీ, ఎయిడ్స్, టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సకాలంలో చికిత్స అందేలా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని కోరారు. ప్రజలు ఈ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎవరైతే రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, గళ్ళబడడం, ఆకలి మందగించడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకస్మికంగా బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలతో బాధపడుతున్నారో వారందరూ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గళ్ళ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఒక వేళ గళ్ళ పరీక్షలలో పాజిటివ్ తేలితే, క్షయ నివారణకు సంబంధించిన మందులను ప్రభుత్వం ఆరు నెలలు పాటు ఉచితంగా అందిస్తుందని వెల్లడించారు. రాగి వర్ణపు మచ్చలున్న లక్షణాలు గల వారు దగ్గరలోని, ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇలాంటి లక్షణాలు లెప్రసీ వ్యాధి లక్షణాలుగా గుర్తించవచ్చు అన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై కూడా ప్రజలకు అవగాహన పెంచాలని వైద్యులకు సూచించారు. ఈ తనిఖీలలో టీబీ, హెచ్ఐవీ కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, టీబీ నివారణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ట్రాన్స్‌కో నెల్లూరు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ గా నారాయణరావు



**నెల్లూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త -వైద్యం :** కొత్తూరు అంబాపురం లోని ఏపీ ట్రాన్స్ కో కార్యాలయం నందు నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.నారాయణరావు, వీరు నరసరావుపేటలో పని చేస్తూ బదిలీపై నెల్లూరు నందు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వీరిని ట్రాన్స్ కో కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం, శాలువాతో సత్కరించిన ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టౌన్ నెల్లూరు ఎం.శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ శివ.

# విద్యుత్ సమస్యలకు సత్వరమే పరిష్కారం



**బిట్రగుంట ఆగస్టు 28 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో విద్యుత్ సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతున్నట్లు ట్రాన్స్కో ఎఇ జడరాయ చెప్పారు. మండలంలోని చెంచు లక్ష్మిపురం, బేతనియాపేటలో గురువారం రెండు 63 కెవిఏ ట్రాన్స్ఫార్మర్ ల స్థానంలో సామర్థం పెంచి రెండు నూతన 100 కెవిఏ ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటుచేసినట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు కావలి ఎమ్మెల్యే,, ఉన్నతఅధికారులు సహ కారం తో ఈ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలి పారు. విద్యుత్ వినియోగదారులు కూడ సమస్య లు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. అదేవిదంగా ప్రజాభిప్రాయసేకరణ లోకూడా తమ పనితీరు పైన నిస్పాక్షపాతంగా వెల్లడించాలని కోరారు.

# ఆర్ ఎస్ ఆర్ లో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రోగ్రాం ముగింపు



**బిట్రగుంట ఆగస్టు 28 ప్రభాతవార్త:** బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ వారి ఆధ్వర్యంలో 80 గంటల పైథాన్, వెబ్ డెవలప్‌మెంట్ శిక్షణా శిబిరం గురువారం సాయంత్రం తో పూర్తయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలలో ఫినిషింగ్ స్కూల్ ఆఫ్ ఎంప్లాయబిలిటీ కార్యక్రమం కింద, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ వారి సహకారంతో 80 గంటల పైథాన్ వెబ్ డెవలప్‌మెంట్ శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించబడిందనీ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థుల టెక్నికల్ నైపుణ్యాలు మరియు పరిశ్రమకు తగిన నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యం. ఇందులో పైథాన్ ప్రోగ్రామింగ్, వెబ్ డెవలప్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్‌లు, డేటాబేస్ ఇంటిగ్రేషన్, రియల్ టైమ్ ప్రాజెక్ట్ అమలు వంటి అంశాలపై శిక్షణ అందించారు. ఐ సి టి అకాడమీకి చెందిన శిక్షకురాలు తోట నందిని ప్రాక్టికల్ ఆధారిత సెషన్లను నిర్వహించి, విద్యార్థులకు అనుభవపూర్వక పరిజ్ఞానం కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్. రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వి. సునీల్ రెడ్డి విద్యార్థులను భవిష్యత్తు నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ చేసిన కృషిని అభినందించారు. అలాగేవిభిన్న విభాగాల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఈ శిక్షణ ద్వారా తమ కోడింగ్ నైపుణ్యాలు మరియు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయని అభిప్రాయపడ్డారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. రాజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ఆర్.వి. రమణ రెడ్డి గారు ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఐ సి టి అకాడమీ, ఎస్‌పిఐసి డాక్టర్ బి.

# కోలాహలంగ ఎడ్లబండలాగుడు పోటీలు



**జలదంకి, ఆగష్టు28, ప్రభాతవార్త:** వినాయకచవితి పర్వదినాన్ని పురష్కరించుకోని మండలకేంద్రమైన జలదంకిలో బుధవారం నిర్వహించిన ఎడ్లబండ లాగుడు పోటీలు ఆనందోత్సహాలమద్య కోలాహలంగ జరిగాయి. స్థానిక జానకీ రామలిం గేశ్వం స్వామి దేవస్థాన ఉత్సవకమిటివారి ఆధ్వర్యంలో ఈపోటీలు ఏర్పాటైనాయి. జిల్లాస్థా యిలో నిర్వహించిన ఈపోటీలలో మొత్తం 15జతలు పాల్గొన్నాయి. మండల టిడిపి అధ్యక్షు దు పులిగుంట మధుమోహన్‌రెడ్డి ప్రారంభించిన పోటీలు ఆద్యంతం ఆశక్తికరంగ సాగాయి. నువ్వా, నేనా అన్నట్లు సాగిన పోటీలు ఎంతో ఉత్కంఠత రేపాయి. హాజరైన జనం ఈలలు కేకలతో కేరింతలు కొడుతుండగ నిర్ధారించిన కాలంప్రకారం మొదటిస్థానంలో పొట్టెపాళెంకు చెందిన ఎడ్లు నిలిచాయి. బహుమతి 25వేలను జలదంకికిచెందిన వేలమూరి బ్రదర్స్ ప్రకటించి అందజేశారు. అలాగే రెండవస్థానంలో గోగులపల్లెకు చెందిన ఎడ్లునిలువగ బహుమతి20వేలును దండా బ్రదర్స్ ప్రకటించి అందజేశారు. తృతీయస్థానంలో నిలిచిన గొల్లపల్లి ఎడ్లకు 15వలేల రూపాయలను పులిగుంట మహేంద్రారెడ్డి ప్రకటించి అందజేశారు. అలాగే నాల్గవస్థానంలో పొట్టేపాళెం ఎడ్లు నిలువగబహుమతి 10వలేలను గోసు మాల్యాద్రి, గంటా సుబ్బానాయుడులు ప్రకటింఇచ అందజేశారు. ఐదవబహుమతిని పొట్టేపాళెంకుచెందిన జట్టుకు రామాల అరుణ్‌కుమార్‌రెడ్డి ప్రకటించి 5వేలను విజేత యజమానికి అందజేశారు. అలాగే పోటీలలో పాల్గొన్న జతలకు ఓదార్పు బహుమతులను నిర్వాహకులు అందజేసి తమ క్రీడాస్ఫూర్తిని చాటుకోవడం విశేషం. పోటీలను తిలకించేందుకు మండలంలోని చుట్టుప్రక్కల గ్రామావారు తరలివచ్చారు.

# కిసాన్ క్రెడిట్ కార్డులపై ప్రత్యేక దృష్టి



**కోవూరు , ఆగస్టు 28 ప్రభాతవార్త :** పాడి రైతులకు సంబంధించి సంబంధిత గ్రామాల్లో కిసాన్ క్రెడిట్ కార్డులపై బ్యాంకుల ద్వారా సంబంధిత పాడి రైతులకు రుణాలు అందించేలా పశు వైద్యులు తగు చొరవ తీసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్ పశువైద్యశాలలో గురువారం కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన పశు వైద్యుల్లతో ,ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వం అన్ని బ్యాంకులకు పాడి రైతులకు రుణాలు ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత బ్యాంక్ మేనేజర్లతో కలిసుకుని పశు వైద్యులు పాడి రైతులకు రుణాలు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. విడవలూరు 736 మంది, కోవూరు మండలాలకు 520 మంది రైతులకు సంబంధించి రుణాలకు గానూ సంబంధిత బ్యాంకులకు దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పశు వైద్యుల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో దండిగుంట పశు వైద్యులు డాక్టర్ గౌతమ్, వేగూరు పశు వైద్యులు డాక్టర్ సుష్మ, లేగుంటపాడు పశు వైద్యులు డాక్టర్ షబానా, విడవలూరు పశు వైద్యులు డాక్టర్ ప్రీతి సాల్మన్, శివకుమార్, రెండు మండలాలకు సంబంధించిన పశు సహాయకులు ఉన్నారు.

**కావలి పురపాలక సంఘం**
ఆర్.ఓ.సి.నెం.542/2025/ఇ1 తేది: 28.08.2025
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**
కావలి పురపాలక సంఘము - ఇంజనీరింగ్ విభాగము - నుడా నిధులు నుండి రూ. 12.50 లక్షలతో టెండరు నెం.37 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ఆన్ లైన్ టెండర్లు కోరబడుచున్నవి.
బిడ్ స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం 04.09.2025 సా॥ గం॥ 5.00 ల వరకు
ప్రైజ్ బిడ్ తెరవబడు తేది మరియు సమయం 05.09.2025 ఉ॥ గం॥ 10.00 లకు
మిగత వివరములు www.apeprocurement.gov.in నందు సంప్రదించవలెను.
సంప్రదించవలసిన సెల్ నెం. 94946 98929
సం/- కమిషనర్, కావలి పురపాలక సంఘం

# విద్యుత్‌పోరాట అమరవీరుల స్మరణతో ప్రతిజ్ఞ



**జలదంకి, ఆగష్టు29, ప్రభాతవార్త:** గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలు, పెంచిన కరంటు చార్జీలపెంపుకు నిరసనగ ఎగిసిపడిన ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరులకు సిపియం నేతలు గురువారం మండలకేంద్రమైన జలదంకిలో జోహార్లర్పించారు. మృత వీరులు బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌లను స్మరించుకున్నారు వారి ఆశయాలను ముందుకు తీసుకు పోతామంటు ప్రతినబూనారు. స్థానిక సురేచెంచురెడ్డి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కామ్రేడ్ టి మాల్యాద్రి, రావి మాల్యాద్రి, గడ్డం మాల్యాద్రి, మేలంగి అంతోని తదితర నేతలు 2వేల సంవత్సరం ఆగష్టు28న బషీర్‌బాగ్‌లో జరిగిన కాల్పులు తదితరాలను గుర్తుచేస్తు ఉద్యమకారులతో ప్రభ్వుతం మోపిన ఉక్కుపాదాన్ని ఖండించారు. ఈసందర్భంగ వారు మాట్లాడుతు ప్రజా ఉద్యమా లను అణచివేయాలన్న కటిలయత్నం ఎప్పటికి విజయాన్ని అందించలేదన్న నగ్నసత్యాన్ని పాలకులు గుర్తెరికి ముందుకుసాగాలన్నారు. ఈరోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలనుఅవలంబిస్తు అనేక విధాలుగ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. రైతులకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందుబాటులో లేకపోవడమే కాకుండ భూములపై సరైన పర్యవేక్షణ కరువైందని పెదవివిరిచారు. గత వైసిపి ప్రభుత్వం, నేటి టిడిపి ప్రభుత్వాలు కేంద్రంలోని మోది సర్కారుకు ప్రణమిల్లుతు వారి కనుసన్నల్లో సాగుతున్నాయని దుయ్యబట్టారు. అందులో భాగమే స్మార్ట్‌మీటర్లు, పెంచిన ట్రూఆఫ్ చార్జీల సర్దుబాటు, విద్యుత్‌చార్జీల పెంపు వంటివన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు అండ్‌కో చేసిన వాగ్దానాలేంటి నేడు వారు వడ్డిస్తున్న విస్తరులేంటని సూటిగప్రశ్నించారు. ప్రస్తుత రాష్ట్ర మంత్రి లోకేష్‌బాబు ఎన్నికలపుడు స్మార్ట్‌మీటర్లపై వువ్వెత్తున ఎగిసిపడినట్లు నటించి అధికారంలోకి వచ్చినసంతరం స్మార్ట్‌మీటర్లే ముద్దని ప్రకటనలివ్వడం సిగ్గుమాలినచర్యగ అభివర్ణించారు. అందుకే అమరవీరులారా మీత్యాగాలను వృథా కానివ్వం మీరు చూపిన సమరశీల బాటలో ప్రయత్నిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోది, ఆదానీల అనుకూల విద్యుత్ సంస్కరణలు, తదితర ప్రజావ్యతిరేక విధానాలపై పోరుసల్పుతామని ప్రతిజ్ఞచేశారు.

## చంద్రబాబుపాలనకు నూటికి నూరు మార్కులు వేస్తున్న ప్రజానీకం



**జలదంకి, ఆగష్టు28, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనను ప్రజలు ఎంతగానో ఆస్వాదిస్తున్నారని తెలుగుదేశం మండల కన్వీనర్ పులిగుంటు మధుమోహన్‌రెడ్డి కొనియాడారుకూటమి ప్రభుత్వం నూతనంగ అందిస్తున్న డిజిటల్ రేషన్‌కార్డులను జలదంకి పంచాయతి పరిధిలోని టంకంవా రిపాళెంలో గురువారం ఆయన లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్బంగ ముదుసలులతో పులిగుంట చంద్రబాబునాయుడి పాలనగూర్చి ఆరాదీశారు. ఎలావుందవ్వా చంద్రన్న ఏలుబడి అంటు మొదలుపెట్టగానే మాకేంనాయన ఠంచన్‌గ పింఛన్ అందజేత, ఉచితబస్ ప్రయాణం ఇంకేం కావాలయ్యా ఆమహానుభావుడే పదికాలాలపాటు ముఖ్యమంత్రిగ వుండాలంటు ఆకాంక్షించడం విశేషం. అనంతరం మధుమోహన్‌రెడ్డి మాట్లాడుతు ఈరోజు సోమశిల జలాలు చివరిప్రాంతంలో వున్న మనకు సాగునీరు అందుతున్నాయంటే ఆయన పుణ్యమేకదా అంటు వ్యాఖ్యానించారు. సిఎం ఆదేశాలలో మన ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ముందుచూపుతో రైతాంగం ముఖాలలో ఆనందఛాయలు కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలలో ఉచితబస్ ప్రయాణం మహిళలకు ఎంతగానో ఉపయుక్తంగ వుందన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పదకాలు ఒక్కొక్కటిగ సమర్ధవంతంగ అమలుపరుస్తు సక్సెస్‌అవుతున్నారని ఇదికదా ప్రజాపాలకుడికి కావాల్సిందంటు శ్లాఘించారు. ఈకార్యక్రమంలో టంకం వారిపాళెం చెరువునీటిసంఘం ఉపాధ్యక్షుడు గోసు రాము లు తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు వైద్య శిబిరం

**కావలి, ఆగస్టు 28, ప్రభాతవార్త:** విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత ఉపకరణాల కోసం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో కావలి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల నందు నేడు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కావలి మండల విద్యాశాఖ అధికారులు బి.గోవిందయ్య, సిహెచ్. వెంకటసుబ్బయ్యలు గురువారం తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఈ క్యాంపునకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి 17 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులు అర్హులని వీరిని ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షించి ఉపకరణాలకు సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు. వినికిడి యంత్రం, వీల్ చైర్, సిపి చైర్, రోలేటర్, ఎం ఆర్ కిట్, బ్రైలీ కిట్ మొదలగు ఉపకరణాలు అందజేస్తారని తెలిపారు దీనికి అవసరమైన 3 పాస్పోటోస్, ఆధార్ కార్డ్, సదరం సర్టిఫికెట్, యుడి ఐడి కార్డులకు సంబంధించి ఏదైనా గుర్తింపు కార్డులను వెంట తీసుకొని క్యాంపునకు హాజరు కావాలనని కోరారు. ఈ వైద్య శిబిరంలో గుర్తించిన విద్యార్థులకు అలిన్కో ద్వారా త్వరలో ఉపకరణాలు అందజేస్తారని తెలిపారు ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# దేవాలయ అభివృద్ది ధ్యేయంగా పాలక మండలి కమిటీ



**వింజమూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో వెలసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి నూతన పాలక మండలి దేవాలయ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందని ఆలయ మాజీ పాలక మండలి చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి దేవాలయ అభివృద్ధి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అంకినపల్లి ఓబుల్‌రెడ్డి మరో మాజీ చైర్మన్ లెక్కల పెద్దమాలకొండారెడ్డిలు తెలిపారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలయ నూతన పాలక మండలి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేస్తుందని తెలిపారు. గతంలో కంటే ఒక నూతన ఒరవడిని సృష్టిస్తూ మహిళా చైర్మన్‌గా లెక్కల కాంతరెడ్డిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆశీస్సులతో నూతన వరవడికి శ్రీకారం చుట్టామన్నారు. అదే విధంగా పాలక మండలి సభ్యులుగా అధిక శాతం మహిళలే ఉన్నారన్నారు. ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసి ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా ఈ ఆలయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెంపుల్ టూరిజంలోకి తీసుకురావాలనే ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు తెలిపారు. అప్పుడే ఆలయం మరింతగా అభివృద్ధి చెంది భక్తులకు అవసరమైన మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు వీలుంటుంది అన్నారు. అంతే కాకుండా శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేసి శనివారం వచ్చే భక్తులక అవసరమైన సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు. అంకినపల్లె ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయం 2008వ సంవత్సరంలో లెక్కల పెద్ద మాలకొండారెడ్డి పాలకమండలి చైర్మన్‌గా ఎన్నికైన సమయంలో ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. సుమారు రెండు కోట్ల రూపాయలతో ఆలయాన్ని వివిధ దశలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి తర్వాత వచ్చిన ధర్మకర్తలు కృషి చేస్తూ ప్రస్తుత దవకు తీసుకు వచ్చారన్నారు. ఈ ఆలయం ఎంతో ప్రాచీనమైందని, మహిమాన్వితమైంది కనుక ఈ ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసి ఎక్కువ మంది భక్తులు దర్శించుకునేందుకు తగిన విధంగా నూతన పాలక మండలి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విశిష్ట అతిథిగా ప్రముఖ సినీ హీరో గుమ్మ కొండా కార్తికేయ హాజరు కానున్నారని వారు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి తిరుపాల్‌రెడ్డి, అన్నపురెడ్డి ధర్మారెడ్డి, బోగిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

